క్లుప్తంగా

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం: రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లి వచ్చిన ఆశాలు, గ్రామపంచాయతీ కార్మికులకు బుధవారం రైల్వేస్టేషన్లో యూనియన్ నాయకులు స్వాగతం పలికారు. యూనియన్ ఉపాధ్యక్షుడు చిన్నన్న, నాయకులు స్వామి, సుజాత, జ్యోతి, పార్వతి, లక్ష్మి, శ్రీనివాస్, రమేష్, వెంకట్రావు, సోనేరావు, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'ఆదివాసీలకు అన్యాయం'

ఉట్నూర్‌రూరల్: ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై ఆదివాసీ ప్రజాప్రతినిధులు నోరు విప్పాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మకి రామారావు పేర్కొన్నారు. బుధవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎమర్జెన్సీ ఉన్నప్పుడు లంబాడాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ పార్లమెంటు ఎలా చట్టం చేసిందన్నారు. రాష్ట్రంలో వేలల్లో ఉన్న లంబాడ జనాభా లక్షల్లో ఎలా పెరిగిందో లంబాడా నాయకులు సమాధానం చెప్పాలన్నారు. సమావేశంలో వెడ్మ శేఖర్, అర్క ఉమేశ్, అర్క గోవింద్‌రావు, వినోద్, మెస్రం హీరాలాల్, పెందూర్ గోవింద్‌రావులు పాల్గొన్నారు.

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి

ఇంద్రవెల్లి: వన మహోత్సవం కార్యక్రమంలో నాటిన ప్రతీ మొక్కను రక్షించడానికి కృషి చేయాలని డీఆర్‌డీవో సాయన్న అన్నారు. బుధవారం మండలంలోని గ్రామాలను సందర్శించి వన మహోత్సవం కార్యక్రమంలో నాటిన మొక్కలను పరిశీలించారు. ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో సుమీర్ హైమద్, ఏపీవో జాదవ్ శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: విద్యుత్ శాఖలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షాపూర్‌లో గల ఎస్‌ఈ కార్యాలయ ఆవరణలో ఎస్‌ఈ జేఆర్ చౌహాన్, ఏఓ దిగంబర్ సహానే మొక్కలు నాటారు. డీఈ హరికృష్ణ, ఏవో శంకర్, ఏడీఈ వరప్రసాద్, దేవగౌడ్, విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

'అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలి'

ఆదిలాబాద్‌టౌన్: చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్ అన్నారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన పీడీఎస్‌యూ నాయకులను బుధవారం హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ప్రశ్నించేందుకు వెళ్లిన వారిని ప్రభుత్వం నిర్బంధించడం సరికాదన్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించిన రమేశ్

ఇచ్చోడ: మండల పరిషత్తు కార్యాలయంలోఎంపీవోగా రమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీవో సాయిప్రసాద్ బదిలీ కావడంతో రమేశ్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈసందర్భంగా రమేశ్‌ను ఎంపీడీవో రమేశ్, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సన్మానించారు.

'ప్రతీ పౌరుడు తమ హక్కులు పొందాలి'

ఇచ్చోడ: భారత రాజ్యాంగం ప్రకారం ప్రతీ పౌరుడు తమ హక్కులు పొందాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండలంలోని జున్నిలో ఏర్పాటు చేసిన సివిల్ రైట్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాల్లో నివసిస్తున్న ప్రతీ ఒక్కరికి తమకు వర్తించే చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

'మున్సిపల్ చైర్మన్ పదవి నుంచి తప్పుకోవాలి'

ఎదులాపురం: పాలన చేతకాకపోతే మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తన పదవి నుంచి తప్పుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ జహీర్ రంజాని అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి మాట్లాడారు. మున్సిపాలిటీలో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. పట్టణ అభివృద్ధిపై చైర్మన్ చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదని ఆరోపించారు. కౌన్సిల్ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాలు జరపడం సమంజసం కాదన్నారు. పట్టణంలో వ్యాధులు విజృంభిస్తున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో చైర్మన్ స్థానికంగా ఉండకుండా హైదరాబాద్‌లో మకాం వేశారని ఆరోపించారు. కౌన్సిలర్లు శ్రీనివాస్, లక్ష్మణ్, సంద నర్సింగ్, వెంకన్న, రామ్‌కుమార్, సుజాత భూమన్న, రాజు, జాఫర్ హుస్సేన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రజలపై సైబర్ దాడులు!

- గ్రామీణులపై నేరగాళ్ల దృష్టి
- వాట్సాప్ కాల్స్‌తో బ్లాక్ మెయిల్
- లింక్‌పై క్లిక్ చేస్తే ఖాతా ఖాళీ



బోథ్: సైబర్ నేరగాళ్ల దృష్టి గ్రామీణవాసులపై పడింది. గ్రామీణ ప్రజలే లక్ష్యంగా సైబర్ అటాక్‌లు జరుగుతున్నాయి. వాట్సాప్ కాల్స్ ద్వారా బ్లాక్‌మెయిల్ చేస్తూ నగదు డిమాండ్ చేస్తున్నారు. తాజాగా జిల్లాలో చాలా చోట్ల సైబర్ దాడులు జరుగుతున్నాయి. ప్రజల్లో అవగాహన ఉంటే సైబర్ దాడులకు అడ్డుకట్టవేయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

వివిధ రూపాల్లో సైబర్ అటాక్‌లు..

పట్టణాల్లో సైబర్ నేరాలపై కొంత అవగాహన రావడంతో సైబర్ నేరగాళ్ల దృష్టి ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలపై పడింది. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజుల నుంచి పలువురికి పోలీసు అధికారి డీపీతో కూడిన వాట్సాప్ కాల్స్ వస్తున్నాయి. తమ కుమార్తె లేదా కుమారుడు డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారని, కేసు నుంచి తప్పించాలంటే డబ్బులు పంపాలని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. అయితే ఫోన్‌లో వారి కుమారుల పేర్లు సరిగ్గా చెబుతుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెంది బాధితులుగా మిగులుతున్నారు. ప్రస్తుతం బోథ్ మండల వ్యాప్తంగా గత పది రోజుల నుంచి దాదాపు 50 మందికి పైగా ఇలాంటి బెదిరింపు కాల్స్ వచ్చాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక మరో రూపంలో బోనస్ పాయింట్లు రీడీమ్ చేసుకోవాలని లింకులు పంపిస్తూ ప్రజల డబ్బులు కొల్లగొడుతున్నారు. లింకులు ఓపెన్ చేస్తే అకౌంట్ల నుంచి నగదు మాయమవుతోంది. కాగా ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

'ఫేక్ కాల్స్ నమ్మొద్దు'

ఆదిలాబాద్‌టౌన్: అపరిచిత వ్యక్తుల నుంచే వచ్చే ఫేక్‌కాల్స్ నమ్మి మోసపోవద్దని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొంతమంది సైబర్ మోసగాళ్లు తల్లిదండ్రులకు ఫోన్ చేసి కొడుకు, కూతురు డ్రగ్స్‌తో పట్టుబడ్డారంటూ డబ్బులు అడిగితే స్పందించవద్దని తెలిపారు.

డ్రగ్ కేసులో ఇరుక్కున్నాడంటూ..

బోథ్ మండల కేంద్రానికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల నిర్వాహకుడికి ఇటీవల వాట్సాప్ కాల్ వచ్చింది. తాను డ్రగ్స్ కంట్రోల్ పోలీసు అధికారిగా చెప్పుకొని తమ కుమారుడు డ్రగ్స్‌తో పట్టుబడ్డాడని, మీడియా ముందు ప్రవేశ పెట్టి జైల్లో వేయనున్నట్లు తెలిపాడు. వాట్సాప్ డీపీలో సైతం పోలీసు డ్రెస్సుతో కూడిన వ్యక్తి ఉండటంతో సదరు పాఠశాల నిర్వాహకుడు ఆందోళన చెందాడు. కుమారుడిని విడిచి పెట్టాలంటే రూ.5 లక్షలు ఇవ్వాల్సి ఉంటుందని సైబర్ నేరగాళ్లు డిమాండ్ చేశారు. కాగా సదరు వ్యక్తి వెంటనే ఫోన్ కట్ చేసి, హైదరాబాద్‌లో ఉన్న తన కుమారుడుకి ఫోన్ చేయగా, తాను బాగానే ఉన్నానని తెలపడంతో ఊపిరిపీల్చుకున్నాడు. వచ్చిన ఫోన్ కాల్ ఫేక్‌గా గుర్తించాడు.

రూ.50 వేలు నొక్కేశారు..

బోథ్ మండలం కొత్త బి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి సైబర్ నేరగాడు వాట్సాప్ కాల్ చేశాడు. మీ కుమారుడు డ్రగ్స్ కేసులో పట్టుబడ్డారని, విడిచిపెట్టాలంటే రూ.50 వేలు గూగుల్ పే చేయాలని బ్లాక్‌మెయిల్ చేశాడు. దీంతో ఖంగుతిన్న ఆ వ్యక్తి వెంటనే సదరు వ్యక్తి పంపించిన లింకు ద్వారా రూ. 50,000 పంపించాడు. అనంతరం తన కుమారుడిని ఫోన్ చేయగా తాను బాగానే ఉన్నానని చెప్పడంతో మోసపోయినట్లు గ్రహించాడు.

సిమెంట్ డీలర్ సైతం బోల్తా..

బోథ్ మండలం సొనాల గ్రామానికి చెందిన ఓ సిమెంట్ డీలర్‌ను సైతం తమ మాయమాటలు చెప్పి బోల్తా కొట్టించారు. ఏకంగా విడతల వారీగా రూ. లక్షా 24 వేలు కొట్టేశారు. తక్కువ ధరకు సిమెంట్‌ను అందిస్తామని నమ్మబలికి నగదును వివిధ అకౌంట్లలో వేయించుకున్నారు. డబ్బులు వేసిన తరువాత ఫోన్‌లు స్విచ్ ఆఫ్ రావడంతో తాను మోసపోయానని డీలర్ గ్రహించాడు. దీంతో సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

లింకు ఓపెన్ చేస్తే డబ్బులు మాయం..

బోథ్ మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి మొబైల్‌ఫోన్‌కు లింకు వచ్చింది. వచ్చిన లింకును ఓపెన్ చేయగానే ఓటీపీ రావడం, ఆ వెంటనే క్రెడిట్ కార్డులో ఉన్న రూ.23,000 విత్‌డ్రా కావడంతో ఖంగుతిన్నాడు. వెంటనే సైబర్ పోలీసులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేశాడు.

మౌలిక వసతులు కల్పించాలని నిరసన

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల, కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్షయ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బాపూలే పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వసతి గృహ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల ఆర్‌సీవో దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకెళ్లినా స్పందన లేదన్నారు. కార్తీక్, అరుణ్, సాయి, నిఖిల్, ఉదయ్, విఘ్నేష్, కై లాష్, శ్రీకాంత్, అఖిల్, కిరణ్, రామ్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

కైలాస్‌నగర్: కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ అన్నారు. ఆదిలాబాద్ బల్దియా కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. పట్టణంలోని పుత్లీబౌళి, హమాలీవాడ అర్బన్ హెల్త్ సెంటర్లకు చెందిన వైద్యులు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్మికులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. మెరుగైన చికిత్స అవసరమైన వారిని జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, రెవెన్యూ అధికారి జాదవ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పశు సంవర్ధకశాఖలో భారీగా బదిలీలు

కై లాస్‌నగర్: జిల్లా పశు సంవర్ధకశాఖలో భారీగా బదిలీలు జరిగాయి. నాలుగేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న అధికారులు, ఉద్యోగులకు స్థానచలనం కల్పిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంయుక్త సంచాలకులను బదిలీల నుంచి మినహాయించిన ప్రభుత్వం ఇతర విభాగాల్లో పనిచేస్తున్న వారిని బదిలీ చేసింది. వారి స్థానాల్లో ఇతర జిల్లాల నుంచి ఇక్కడికి కేటాయించింది.

అధికారి	ప్రస్తుతం పనిచేస్తున్న స్థానం	బదిలీ స్థానం
వీఎల్‌వోలు..		
1.సరిత	వాగాపూర్	శ్యాంపూర్
2.లాల్‌దేవ్	వీఎల్‌ఓ, శ్యాంపూర్	వాగాపూర్
3. వెంకన్న	వీఎల్‌ఓ పార్‌పెల్లి, నిర్మల్	తర్నం,ఆదిలాబాద్
4. నరేందర్	వీఏడీవీఏహెచ్‌వో, నిర్మల్	పీవీసీ, నేరడిగొండ
5. ఈ.ప్రవీణ్	వీఏ, ఉట్నూర్	బోథ్
6. దూస స్వామి	వీఏ పీవీసీ, తలమడుగు	డీవీఏహెచ్‌ఓ, ఆదిలాబాద్
7. బి.కార్తీక్	వీఏ పీవీసీ, సోనాల	ఏవీహెచ్, ఉట్నూర్
8 .తేజస్విని	వీఏ ఏవీహెచ్, బోథ్	ఏవీసీ, సొనాల
9 అబ్దుల్ అల్తాఫ్	వీఏ పీవీసీ, నార్నూర్	పీవీసీ, యూఎస్‌తండా
10. ఏ.హరీశ్	వీఏ పీవీసీ, సాంగిడి	పీవీసీ, తలమడుగు
11. ఏ.విశాల్	వీఏ డీవీహెచ్‌ఓ, ఆదిలాబాద్	పీవీసీ, సాంగిడి
12. జే.మాధవ్	వీఏ పీవీసీ,యుఎస్‌తాండా	పీవీసీ, నార్నూర్
13. జె.అనిత	వీఏ పీవీసీ, నేరడిగొండ	ఏవీహెచ్, నిర్మల్
జేవీవోలు..		
1. బి.రమణయ్య	ఎస్‌సీఏహెచ్, అర్లి–టి	వెల్గుల్ల, జగిత్యాల
2.ఎం.వినిల్ కుమార్	ఎస్‌సీహెచ్, వర్షకొండ	అర్లి–టి
సీనియర్ అసిస్టెంట్‌లు..		
1. ప్రశాంత్‌సింగ్ ఠాకూర్	సీనియర్ అసిస్టెంట్	డీవీహెచ్‌ఓ, నిర్మల్
2. కె.శైలజ	సీనియర్ అసిస్టెంట్	ఆదిలాబాద్
వీఎస్‌ఏలు..		
1. దూద్‌రాం రాథోడ్	పీవీసీ, తలమడుగు	డీవీహెచ్, ఆదిలాబాద్
2. డా.వి.సురేశ్	డీవీహెచ్, ఆదిలాబాద్	పీవీసీ, యాపల్‌గూడ
3. డా.శ్రావణ్‌కుమార్	పీవీసీ, శాంతాపూర్	పీవీసీ, సాంగిడి
4,. రాథోడ్ జీవన్	పీవీసీ, గుడిహత్నూర్	పీవీసీ, నేరడిగొండ

డిగ్రీ కళాశాలల లెక్చరర్లకు బదిలీలు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో నాలుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్, లెక్చరర్లను బదిలీ చేస్తూ బుధవారం ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఆదిలాబాద్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ను ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీ చేశారు. ఈ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లు నర్సింగ్‌రావు, విజయ్ కుమార్, తిరుపతి, జాకిర్ హుస్సేన్, రఘునాథ్, సాయిప్రసాద్, దయాకర్, ప్రతాప్ సింగ్, కె.రమేష్, పీడీ అనితలు ఉట్నూర్, నిర్మల్, ఇచ్చోడ కళాశాలలకు బదిలీ అయ్యారు. ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జలగం అనిత ఇచ్చోడకు బదిలీ అయ్యారు. ఇదే కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్లు ప్రభాత్‌రావు, సంతోష్ కుమార్, ముజీబ్‌లకు స్థానచలనం జరిగింది. అదేవిధంగా ఉట్నూర్‌లో పనిచేస్తున్న సంగీత, శ్రావణి, శ్రీధర దేవి, రవికిరణ్‌లకు బదిలీ జరిగింది. వీరు ప్రభుత్వ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలకు రానున్నారు. కాగా గత రెండేళ్ల క్రితం కొత్తగా ఇచ్చోడలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయగా, ప్రిన్సిపాల్‌తో పాటు అందరూ ఇన్‌చార్జీలు ఉన్నారు. ఒక్క పోస్టు కూడా రెగ్యులర్ లేకపోగా, ఈ బదిలీల్లో భాగంగా దాదాపు అన్ని పోస్టులు భర్తీ అయ్యాయి. ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో 11 మందికి, ఆదిలాబాద్ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో 4, ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నలుగురికి బదిలీలు జరిగాయి.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఆదిలాబాద్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో బుధవారం నిర్వహించిన సంకట మోచన హనుమాన్ ఆలయ గోపుర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మ ప్రాశస్త్యాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ సమాజ ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపెల్లి హనుమాన్లు, భాస్కర్, ఉదయ్ కుమార్, కోరేడ్డి లెనిన్, రామేశ్వర్, నల్ల మహేందర్, రాజు, గణేశ్, ధమ్మపాల్ తదితరులు ఉన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న జోగు రామన్న

ప్రజల సంక్షేమానికి కృషి..

ఆదిలాబాద్‌రూరల్: తనకు పదవులు ఉన్న లేకున్నా ప్రజల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బుధవారం మావల మండలం పిట్టల్‌వాడలో నిర్వహించిన అన్న బావు సాఠె కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగారం వాగ్మారే ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గంగారాం వాగ్మారే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, నాయకులు ఉద్ధవ్, వాసుదేవ్, ధమ్మాపాల్, కుమ్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సీఎస్‌పీ సెంటర్ ప్రారంభం

నార్నూర్: మండలంలోని మాన్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాజులగూడ గ్రామంలో నూతనంగా ఎస్‌బీఐ బ్యాంక్ సహకారంతో సీఎస్‌పీ సెంటర్‌ను బుధవారం ప్రారంభించారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తొడసం నాగోరావు, మాజీ సర్పంచ్‌లు రాథోడ్ సావిందర్, రాథోడ్ విష్ణు, రాథోడ్ రాజునాయక్, నాయకులు కరీం ఖాన్, మెస్రం నాగోరావు తదితరులు ఉన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

బోథ్: మండలంలోని మర్లపెల్లి గ్రామ శివారులో బుధవారం పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్నట్లు ఎస్సై రాము తెలిపారు. వారి వద్ద నుంచి రూ.17,610 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాలు

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని కోర్టు ఎదుట ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. స్థానికుల వివరాల ప్రకారం.. నార్నూర్ మండల కేంద్రానికి చెందిన రాథోడ్ ప్రకాశ్, చౌహాన్ రామేశ్వర్‌లు ఉట్నూర్ నుంచి నార్నూర్ వైపు వెళ్తుండగా కోర్టు సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో రాథోడ్ ప్రకాశ్‌కు తీవ్ర గాయాలు కాగా రామేశ్వర్ కాలికి గాయమైంది. స్థానికులు క్షతగాత్రులను 108 ద్వారా ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం రిమ్స్ ఆసుపత్రికి రెఫర్ చేశారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

బేల: మండలంలోని మశాల(బి) గ్రామానికి చెందిన ఆదివాసీ నిరుపేద కుటుంబం అదే సంగీత హుసేన్‌కు బుధవారం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ రూపేశ్‌రెడ్డి సొంత డబ్బులతో ఎల్ఐసీ బీమా పాలసీ చేయించి చేయూత అందించారు. ఏటా పాలసీ ప్రీమియాన్ని సొంతంగా చెల్లిస్తానన్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడే అవినాష్, నాయకులు ఈశ్వర్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

అసత్య హామీలతో అధికారం

ఉట్నూర్‌రూరల్: రాష్ట్రంలో అసత్య హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్యా జాన్సన్‌నాయక్ ఆరోపించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన నాయకులు

బోథ్: నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు మండల బీఆర్ఎస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సుభాష్, బుచ్చన్న, భీంరావ్, లక్ష్మణ్, జగన్, వెంటకరమణ, లింబయ్య, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ బదిలీ ఆపాలని ధర్నా

కై లాస్‌నగర్: తమ ప్రిన్సిపాల్ జలగం అనిత బదిలీని ఆపాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కలిసి వినతిపత్రం అందజేశారు.

నిజాయతీ చాటుకున్న విద్యార్థులు

ఆదిలాబాద్‌టౌన్: తమకు దొరికిన సెల్‌ఫోన్‌ను పోలీసుస్టేషన్‌లో అప్పగించి ముగ్గురు విద్యార్థులు నిజాయితీ చాటుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ కళాశాల మైదానంలో బొక్కలగూడకు చెందిన సాత్విక్, రితీష్, శివరాజ్‌లు బుధవారం ఆడుకుంటుండగా సెల్‌ఫోన్ దొరికింది. వెంటనే వారు వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో సెల్‌ఫోన్ అప్పగించారు.

పాఠశాలను ప్రారంభించాలని వినతి

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నూతన భవనాన్ని వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డితో పాటు పలువురు నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ రాజార్షిషాను కలిసి విన్నవించారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఉపసంచాలకులు దిలీప్‌కుమార్ బదిలీల్లో భాగంగా హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం ఆయనకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానించారు.

అధ్యాపకులకు..

ఉట్నూర్‌రూరల్: బదిలీపై వెళ్తున్న డిగ్రీ కళాశాల అధ్యాపకులు సంగీత, శ్రావణి, శ్రీధరదేవి, జాడి రవి కిరణ్, అటెండర్ సావిత్రిలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వామి ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు.

ఆర్ఐకి..

నార్నూర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఇంద్రవెల్లి ఆర్ఐగా బదిలీపై వెళ్తున్న ఆర్ఐ రాథోడ్ కవితను బుధవారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది శాలువతో సన్మానించారు. తహసీల్దార్ జాడి రాజలింగు, డీటీ అమృత్‌లాల్, ఆర్ఐ నీలా, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

బల్దియా అధికారులకు..

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్తున్న బల్దియా ఇంజనీరింగ్ అధికారులు యూనుస్, అరుణ్‌కుమార్‌లను బుధవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. చైర్మన్ జోగు ప్రేమేందర్, కమిషనర్ ఖమర్ అహ్మద్‌లు పులమాల, శాలువలతో సత్కరించారు.

ఉపాధ్యాయురాలికి..

ఆదిలాబాద్‌టౌన్: పట్టణంలోని ఆదిత్యనగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు శ్రీలతను కౌన్సిలర్ పవన్ నాయక్‌తో పాటు కాలనీవాసులు బుధవారం సన్మానించారు. ఆమె స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది జెడ్పీహెచ్ఎస్ కుచులాపూర్‌కు బదిలీ అయ్యారు.

పదోన్నతి పొందిన న్యాయవాదికి..

నేరడిగొండ: బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదిగా ఉన్న ఆదివాసీ బిడ్డ పంద్రం శంకర్‌ను మండల ఆదివాసీ నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆదివాసీ ముద్దు బిడ్డ శంకర్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పదోన్నతి పొందడం అభినందనీయమన్నారు.

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు..

తాంసి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీల్లో భాగంగా ఇతర కార్యాలయాలకు వెళ్లిన అధికారులను బుధవారం కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ఉద్యోగులు ఆర్ఐ మహేందర్, జూనియర్ అసిస్టెంట్ బాపురావు, ధరణి ఆపరేటర్ కృష్ణ, ఏఎస్‌వో దయాకర్‌లను తహసీల్దార్ లక్ష్మి, డీటీ విష్ణు సన్మానించారు. సీనియర్ అసిస్టెంట్ నరేశ్, జూనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర, ఆర్ఐ సంతోష్, ఆపరేటర్ ప్రశాంత్, ప్రవీణ్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ఆదిలాబాద్: బీసీల సమస్యల గురించి అసెంబ్లీలో ప్రస్తావించడంతో బీజేఎల్పీ ఉపనేత, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం సత్కరించి, పుష్పగుచ్ఛం అందించారు. తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేందర్ శివయ్య ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కాల దత్తు, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కాసర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ మేనేజర్‌గా రవీందర్

నార్నూర్: ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌గా బుధవారం రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జై భారత్ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దీపక్ శాలువాతో సన్మానించారు. జై భారత్ మండల కార్యదర్శి నేతాజీ, కార్యకర్తలు సతీశ్, శ్రీను, చందు తదితరులు ఉన్నారు.

గౌడ సంక్షేమ సంఘం మహిళా విభాగం కమిటీ ఎన్నిక

ఆదిలాబాద్‌రూరల్: తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా మహిళ విభాగం కమిటీని బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు రమేశ్ చందర్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్‌లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కమిటీ అధ్యక్షురాలిగా పద్మావతి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా రజనీగౌడ్, కోశాధికారిగా మాలాశ్రీ గౌడ్, గౌరవ అధ్యక్షురాలిగా రమాంజలి గౌడ్, ఉపాధ్యక్షులుగా జమునబాయి గౌడ్, జయలక్ష్మి గౌడ్, మేఘనాగౌడ్, విజయ గౌడ్, ఉప కార్యదర్శులుగా రమాదేవి గౌడ్, వీణ గౌడ్, కల్పన గౌడ్, కావేరి గౌడ్, పూజా గౌడ్, భారతి గౌడ్‌లు ఉన్నారు. బీసీ సంక్షేమ సంఘం మహిళ విభాగం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమా, ఉమా మహేశ్వరి, గౌడ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, గణేశ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్: మండల కేంద్రానికి చెందిన అల్లకొండ భోజన్న, మంచికుంట లక్ష్మణ్ ఇటీవల మృతిచెందడంతో తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బాధిత కుటుంబాలను బుధవారం పరామర్శించారు.

కళాబృందానికి మైక్‌సెట్ అందజేత

ఆదిలాబాద్‌రూరల్: వానాకాలంలో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కళా బృందం ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా గ్రామాల్లో పాటల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. వారి వద్ద మైక్‌సెట్ లేకపోవడంతో స్పందించిన డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ బుధవారం జిల్లా కేంద్రంలోని కొలాం ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారికి రూ.21వేల విలువ చేసే మైక్‌సెట్ అందజేశారు. దీంతో కళాబృందం సభ్యులు డీఎంహెచ్‌వోకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీధర్, జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథి, హెచ్ఎం నారాయణ రావు, తదితరులు ఉన్నారు.

మత్తడివాగు ప్రాజెక్టు పరిశీలన

తాంసి: మండలంలోని వడ్డాడి సమీపంలో ఉన్న మత్తడివాగు ప్రాజెక్టును బుధవారం జిల్లా నీటిపారుదలశాఖ ఈఈ విఠల్ సందర్శించారు. ప్రాజెక్టు నీటిమట్టంతో పాటు ఇన్‌ఫ్లో ద్వారా వస్తున్న వరదనీటి వివరాలను ఏఈ హరీశ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. వర్షాలతో ఇన్‌ఫ్లో ద్వారా భారీగా వరదనీరు వచ్చే అవకాశం ఉండడంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట డీఈ శ్రీనివాస్, ఏఈ హరీశ్, ప్రాజెక్టు సిబ్బంది పోచ్చన్న, గంగన్న తదితరులు ఉన్నారు.



ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఈఈ విఠల్